**విలేఖరులు కావలెను**

ప(త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM


సంపుటి: 03 | సంచిక : 225 | సోమవారం, మార్చి 17, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


ఇక సూపర్ ఫాస్ట్‌గా అమరావతి నిర్మాణం

## సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం

**అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు**

**జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు నేడు ఒప్పందం**



ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు ఏపీ కేబినెట్ సమావేశం

**సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ**

**పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

**అమరావతి పనులకు పచ్చ జెండా ఊపనున్న కేబినెట్**



## పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి: ప్రధాని మోదీ

**శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ**

**2002 గుజరాత్ అల్లర్లపై వివరణ**

**తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు. తన మొదటి

(మిగతా 2వ పేజీలో)

## ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు: సీఎం రేవంత్

**స్టేషన్ ఘనపూర్ లో ప్రజాపాలన సభ.. హాజరైన రేవంత్**

**తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని వెల్లడి**



తనను, తన కుటుంబాన్ని, తన పిల్లలను తిట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధపడ్డారని, కానీ గత ఐదారేళ్లుగా వారు చేసిన పనే ఈరోజు ఆయన మీదకు తిరిగి వెళ్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామని, మనం చేసింది మనకు తిరిగి వస్తుందని భావిస్తుంటామని పేర్కొన్నారు. అందుకే రేవంత్ రెడ్డి చేసింది ఆయనకు వాపస్ (తిరిగి) వచ్చిందని పేర్కొన్నారు. ఆయన మొదలుపెట్టిన విష సంస్కృతి తిరిగి ఆయన మెడకే చుట్టుకుందని ఆమె అన్నారు. తద్వారా, మనం ఏది చేస్తామో అదే తిరిగి వస్తుందని ముఖ్యమంత్రి విషయం ద్వారా మనకు రుజువైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులం హుందాగా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకే, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆ తర్వాత మాట్లాడదామని చెప్పామని వెల్లడించారు. కానీ అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారని, కానీ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. 'ఎవరైనా సరే నేను బట్టలూడదీసి బజారులో ఊరేగిస్తా'నని రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ రోజు చరిత్రలో బ్లాక్ డే అని ఆమె అన్నారు. తన కుటుంబాన్ని తిడుతున్నారని చెబుతూనే, ఆయన ప్రయోగిస్తున్న భాష సరిగ్గా లేదని అన్నారు. యథా రాజా తథా ప్రజ కాబట్టి మీరు మాటలు మాట్లాడటం ఆపివేయాలని సూచించారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగ తీర్మానానికి ధన్యవాదాలు చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలికి వచ్చారని చెప్పారు. ఆ సమయంలో, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులం ఆయనను డిమాండ్ చేశామని

(మిగతా 2వ పేజీలో)



## సీఎం మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు: హరీశ్

**సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు**

**రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని వెల్లడి**

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్**

తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని

(మిగతా 2వ పేజీలో)

## ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి



## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది:మంత్రి బండి సంజయ్

తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి..

**పెనుగాలులకు ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు**

**వంద కి.మీ. వేగంతో వీచిన గాలులకు రోడ్లపై వాహనాలు బోల్తా**

**మిన్నెసొటా, సౌత్ డకోటాలకు పొంచి ఉన్న మంచు తుఫాన్ ముప్పు**



అగ్రరాజ్యం అమెరికాను టోర్నడోలు వణికిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో పెనుగాలులు విధ్వంసం సృష్టించాయి. వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలు బోల్తాపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 34 మంది మృత్యువాత పడ్డారని అధికారులు

(మిగతా 2వ పేజీలో)

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన

# నేడు ఏపీ కేబినెట్ సమావేశం

### సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ

### పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

### అమరావతి పనులకు పచ్చ జెండా ఊపనున్న కేబినెట్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రేపు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏ ఆమోదించిన రూ.37,072 కోట్ల టెండర్ల పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15,081 కోట్ల పనులకు ఆమోదం తెలపనుంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించనుంది. 10 సంస్థల ద్వారా వచ్చే రూ.1,21,659 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, ముందుగా 26 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది.



# ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు

# 4 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ప్రభుత్వ టెండర్ల ఖరారులో నాలుగు శాతం రిజర్వేషన్లు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కర్ణాటక క్యాబినెట్ కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ కొత్త సవరణలో ముస్లిం కాంట్రాక్టర్లకు టెండర్లలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ విదానంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "కర్ణాటకలో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల పనులు, హక్కులు రాజ్యాంగ హామీలను కాంగ్రెస్ లాక్కుంటోంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం రాజ్యాంగాన్ని స్పష్టంగా విస్మరించడమే. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మత ఆధారిత ఉద్యోగ రిజర్వేషన్ల నుండి ఇప్పుడు ప్రభుత్వ టెండర్లలో రిజర్వేషన్ల వరకు ప్రమాదకరమైన ఉదాహరణను సృష్టిస్తున్నాయి. ఈ మత ఆధారిత రిజర్వేషన్ అన్యాయమే కాదు, రాజ్యాంగ విరుద్ధం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమే"నని కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో కూడా ఇలానే చేస్తారేమో అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.




# మార్చిలోనే మాడుపగిలే ఎండలు

**ఈ మూడు రోజులు భగభగలే.. ఈ నెల 20 వరకు ఎండల తీవ్రతతో పాటు**

**వడగాలులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచన ఆదిలాబాద్‌లో**

**41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత 21 నుంచి అక్కడక్కడా తేలికపాటి వర్ష సూచన**

హైదరాబాద్: మార్చి నెలలోనే ఎండలు మండి పోతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తాజాగా రా ష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటినట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అత్యధికంగా 41 డిగ్రీ ల ఉష్ణోగ్రత ఆదిలాబాద్ జిల్లాలో నమోదైనట్లు తెలిపింది. తెలంగాణలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణం లో ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది. అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడ గాలులు వీచే అవకాశం ఉందని పలు జిల్లాలకు హెచ్చరికలు జారీచేసింది. మార్చి 16 నుంచి వచ్చే మూడు రోజుల పాటు ఎండలు మరింత పెరగనున్నాయని తెలిపింది. మార్చి 20 వరకు ఎండల తీవ్రతతో పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వడ గాలులు వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగా ణ జిల్లాలో ఎఫెక్ట్ అధికంగా ఉండే అవకాశం ఉంది. అదిలాబాద్, కొమురం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు అక్కడ వడగాలులు వీచే అవకా శం ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మధ్యాహ్నం 11 గంటల నుం చి 3.30 గంటల మధ్య అవసరముంటేనే బయటకు రావలని సూచించింది. మార్చి 15న తెలంగాణలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొమరం భీం జి ల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. అదిలాబా ద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల వనపర్తి, నాగర్ కర్నూల్, జగిత్యాల , సిద్దిపేట జిల్లాలో 41 డిగ్రీల పైనే గరిష్ట ఉష్ణోగ్ర త నమోదైంది. మిగతా అన్ని జిల్లాలో దాదాపు 39 నుంచి 40 డిగ్రీల మధ్యన నమోదయ్యాయి.



హైదరాబాద్‌లో మార్చి 15న 39.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మండుతున్న ఎండలతో పాటు వడగాలుల తీవ్రత కూడా పెరగడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ క్రమంలో రానున్న రెండు రోజుల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా మండుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. ఈ నెల 21 నుంచి రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరోవైపు సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.



# నేడు ఎస్సీ

# వర్గీకరణ, బిసి బిల్లులు

హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎస్సీ వర్గీకరణ, బీసీలకు విద్యాసంస్థల్లో , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడతారు. అలాగే బీసీల బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడతారు. అలాగే దేవాదాయ శాఖకు చెందిన బిల్లును మంత్రి కొండా సురేఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లును సభ్యుల ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు. కాగా సోమవారం శాసన మండలిలో ఎలాంటి బిల్లులను ప్రవేశపెట్టడంలేదు. కేవలం ప్రశ్నోత్తరాలు మాత్రమే మండలిలో జరుగుతాయి. శాసన సభల్లో బిల్లులను

# ఎఫ్‌టిఎ చర్చలు పునఃప్రారంభం



ఆర్థిక సంబంధాల పెంపుదల నిమిత్తం ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను దాదాపు పది సంవత్సరాల తరువాత తిరిగి ప్రారంభించినట్లు భారత్, న్యూజిలాండ్ ఆదివారం ప్రకటించాయి. సరకులు, సేవలు, పెట్టుబడి రంగాల్లో వాణిజ్యం పెంపుదలకు సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఇసిఎ) కోసం భారత్, న్యూజిలాండ్ 2010 ఏప్రిల్‌లో సంప్రదింపులను ప్రారంభించాయి. అయితే, పది రౌండ్ల మేరకు సంప్రదింపులు సాగించిన తరువాత చర్చలను 2015 ఫిబ్రవరిలో రెండు దేశాలు ఆపివేశాయి. 'సమగ్ర, పరస్పర ప్రయోజనకర భారత, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను ప్రారంభించినట్లు ప్రకటించేందుకు రెండు దేశాలు సంతోషిస్తున్నాయి' అని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడి శాఖ మంత్రి టాడ్ మెక్‌కే సమావేశం అనంతరం ఈ ప్రకటన వచ్చింది. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ నాలుగు రోజుల పర్యటనపై ఆదివారం ఢిల్లీ చేరుకున్నారు. 'సప్లయి చైన్ సమగ్రత పెరుగుదల, మార్కెట్ సౌకర్యం మెరుగుదల సాధించడం భారత్, న్యూజిలాండ్ ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం' అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలియజేసింది. 'ద్వైపాక్షిక వాణిజ్యం క్రమంగా వృద్ధి చెందుతూ ఏప్రిల్‌జనవరి 2025లో ఒక బిలియన్ డాలర్లను దాటడంతో ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం మా దేశాల పరస్పర వృద్ధి, సంపద పెంచుతూ వాణిజ్య సంస్థలు, వినియోగదారులకు కొత్త మార్గాలను తెరవడం' అని గోయల్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. మేధో సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసర్చ్ ఇనీషియేటివ్ (జిటిఆర్ఐ) అభిప్రాయం ప్రకారం, తిరిగి ప్రారంభించిన చర్చల్లో ప్రధాన సవాల్ టారిఫ్ వ్యవస్థల్లో అంతరం అవుతుంది. న్యూజిలాండ్ సగటు దిగుమతి టారిఫ్ కేవలం 2.3 శాతం. ఆ దేశం టారిఫ్ వర్గాలలో సగంపైగా ఇప్పటికే సుంకాల రహితం. అంటే భారతీయ సరకులకు ఇప్పటికే ఆ దేశం మార్కెట్ బాగా అందుబాటులో ఉన్నది. అందుకు భిన్నంగా భారత సగటు టారిఫ్ 17.8 శాతంగా ఉన్నది. అంటే భారత్ టారిఫ్‌లను గణనీయంగా తగ్గించవలసి ఉంటుందన్నమాట. దీనితో సాంప్రదాయక ఎఫ్‌టిఎ భారత్‌కు అంతగా ఆకర్షణీయం కాకపోవచ్చు. 'చర్చలు తిరిగి మొదలవుతున్నందున రెండు దేశాలు విజయవంతంగా ముందుకు సాగేందుకు ఈ సమస్యలపై ఉమ్మడి పరిష్కార మార్గం కనుగొనవలసిన అవసరం ఉంటుంది' అని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ సూచించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 873.4 మిలియన్ డాలర్లుగా ఉన్నది. (202324లో ఎగుమతుల విలువ 538.33 మిలియన్ డాలర్లుగాను, దిగుమతుల విలువ 335 మిలియన్ డాలర్లుగాను ఉన్నాయి).

# పాక్ నుంచి శత్రుత్వం,

# ద్రోహం ఎదురయ్యాయి: ప్రధాని మోదీ

పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ... గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు. 2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

# ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్

# దివాలా తీయించారు: సీఎం రేవంత్

తెలిపారు. కానీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారికి కూడా కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ మీద మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి తన హుందాతనాన్ని పెంచుకోవాలని హితవు పలికారు.

# సీఎం మాట్లాడే బూతులకు

# జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు: హరీశ్

ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు. రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు. రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

# తెలంగాణ మరో శ్రీలంకలా

# మారబోతోంది:మంత్రి బండి సంజయ్

కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు. సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్ష్యంతో పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి..

తెలిపారు. కెనడా నుంచి టెక్సస్ వైపు గంటకు 130 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. టోర్నడోల ధాటికి మిస్సోరీలో 12 మంది, ఆర్కన్సాస్‌లో ముగ్గురు, కాన్సాస్‌లో 8 మంది, మిస్సిస్సిప్పీలో ఆరుగురు, టెక్సస్‌లో నలుగురు మరణించారు. ఆర్కన్సాస్‌లో 29 మందికి పైగా గాయపడ్డారు. కార్చిచ్చులు చెలరేగడంతో ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సస్, కాన్సస్‌లలో ఆయా ప్రాంతాల నుంచి జనాలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని పలు ప్రాంతాలకు మంచు తుఫాన్ ముప్పు ఉందని అధికారులు హెచ్చరించారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 16: భీమారం మండలంలో ని కొత్త పల్లి గ్రామంలో అంగడి మమత అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు, ఎస్సై మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి మల్లయ్య కు 15 సంవత్సరాల క్రితం మమతతో వివాహం జరిగినట్లు, మృతురాలి భర్త మల్లేష్ కు మతిస్థిమితం సరిగా లేకపోగా అన్ని అమ్మి వేస్తున్నాడని భార్యాభర్తలకు ఈ మధ్యకాలంలో గొడవలు జరుగుతున్నట్టు, తన సోదరిని తన భర్త అంగడి మల్లేష్ హత్య చేసి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తూ మృతురాలి సోదరి గోమాస మౌనిక ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు

# రాజీవ్ వికాసం రుణాలు

# గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చ్ 16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం"రాజీవ్ యువ వికాసం పథకం"ఈనెల 17వ తారీకు నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కావున గిరిజన నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసీ నాయక్ పోడు హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న తెలిపారు, గంజి రాజన్న మాట్లాడుతూ రుణాల దరఖాస్తుకు సంబంధించిన ఏమైనా అనుమానాలు ఉంటే సమాచారం కొరకై ప్రాజెక్టు అధికారి సమీకృత గిరిజన సమృద్ధి సంస్థ (ఐటీడీఏ) జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ( డిటి డివో) కార్యాలయంలో సంప్రదించాలన్నారు



# పదవి ఉన్నా లేకున్నా ప్రజల శ్రేయస్సే ముఖ్యం

## -మెట్టు బాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.16) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉదయం 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి సహకారంతో సాయి జ్యోతి ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కాలనీవాసులకు,చుట్టూ పక్కల ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కండ్ల డ్రాప్స్,కళ్లద్దాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి మనిషికి నయనం ( కండ్లు) ప్రధానమని ఆర్ జి కేలో ఉండే ప్రజలంతా నిరుపేదలు వారికి పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు సేవ చేస్తూనే ఉంటానని ఆ ఉద్దేశంతోనే ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గాంధీ,వైద్య సిబ్బంది వినీత,ఇమ్రాజ్,వినయ్,రమేష్ లతోపాటు కాలనీవాసులు,ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి,9వ వార్డు ఉపాధ్యక్షుడు విగ్నేష్,మహిళా అధ్యక్షురాలు దీప్తి రెడ్డి పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో గల జన్నారం

# డివిజన్లోని పైడిపల్లి బీట్ లో.కొనసాగుతున్న ఆక్రమ

# కలప దందా పట్టించుకోని అటవీ అధికారులు





జనసముద్రం న్యూస్ జన్నారం మండల ప్రతినిధి

మార్చి 16 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని జన్నారం డివిజన్లో గల పైడిపల్లి శివారులో మంచిర్యాల టు నిర్మల్ వెళ్లే రహదారికి పది మీటర్ల దూరంలోనే టేకు చెట్లను నరికి వేయబడి ఉన్నాయి వాటిని అధికారులు చూసి చూడనట్టుగా వదిలేయడం జరుగుతున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి దాచుకున్న సంపదను అడవి దొంగలు ఏద వెచ్చగా తీసుకెళ్లడం జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలు గ్రామస్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒక రహదారి ప్రక్కనే టేకు కలప భారీ వృక్షాలు నేలమట్టం అవడంతో మరియు లోపల తెలిసి తెలియని ఇంకా ఎన్ని టేకు కలప వృక్షాలు పడి ఉన్నాయో వాటిపై తక్షణమే పూర్తి సమగ్రత విచారణ జరిపించి ఆ బీట్ కు సంబంధించిన అధికారులను తక్షణమే వారిపై చర్యలు తీసుకొని బీటు నుండి వారిని తొలగించి సరైన అధికారులను నియమించవలసిందిగా కోరుతున్నారు ఆ యొక్క బీట్ లో మరల ఇలాంటి టేకు కర్ర చెట్లను నరకకుండా చూడాలని అటవీని కాపాడాలని జన్నారం మండల వాసులు కోరుచున్నారు



# ఆర్థిక సహాయం అందజేత

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 16 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రామయంపల్లి గ్రామంలో శ్రీనివాస్ అనే యువకుడు బైక్ ఆక్సిడెంట్ లో మరణించిన విషయం తెలుసుకొని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ గారు వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో లీలా గ్రూప్ సభ్యులు జి. శ్రీనివాస్ నాయక్ సురేష్ నాయక్ సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ, మహేష్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178లో గుడిసెలు

# వేసుకున్న ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలి

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.16)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178లో గుడిసెలు వేసుకున్న ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున సర్వేనెంబర్ 178లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న కార్యక్రమంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని,మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆనాడు ఇండ్లను నిర్మించుకోలేదని అన్నారు.గత రెండు,మూడేళ్ల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో పేదలు పోరాటం చేసిన ఫలితంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి ప్రభుత్వ స్థలంలో ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని అప్పటి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారని,ఇచ్చిన హామీ మేరకు ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు తగిలించారే తప్ప పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదని గుర్తు చేశారు.25 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి అప్పటి ప్రభుత్వం నుండి నేటి వరకు మూడు ప్రభుత్వాలు మారినా రాయరావుపేట పేదలకు సొంత ఇంటి కళ నెరవేరలేదన్నారు.ఈ 25 ఏళ్లలో ఒక్క కుటుంబంతో ఉన్న ఇల్లు నేడు మూడు కుటుంబాలతో ఒకే ఇల్లుగా ఉన్నదని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తామని చెప్పింది.అందుకు ప్రజా పాలన సందర్భంగా గ్రామ సభలు నిర్వహించింది.రాయరావుపేటలో జరిగిన గ్రామసభలో సొంత జాగా ఉన్న వాళ్ళని మాత్రమే ఎంపిక చేశారని అన్నారు.సొంత జాగా లేని వాళ్ళు సర్వే నెంబర్ 178 లో ఈరోజు గుడిసెలు వేసుకున్నారని,గుడిసెలు వేసుకున్న వారికి ఇక్కడే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయుటకు స్థానిక తహసీల్దారు,ఆర్డీవో,కలెక్టర్,ఎమ్మెల్యే,మంత్రి బాధ్యత వహించాలన్నారు. రాయరావుపేటలో ఇప్పటికే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని చిన్న తరహా పరిశ్రమలకు గత




ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.కానీ ఇదే గ్రామంలో సొంత ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ,ఒకే ఇంట్లో రెండు,మూడు కుటుంబాలు మగ్గుతున్నా అధికారులు ,ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ఇట్టి ప్రభుత్వ స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎరుకలి ఎల్లయ్య గౌడ్,నాయకులు మెట్టు వినోద్ కుమార్,గద్దె యాదగిరి,బండ యాదగిరి,గంగదారి చంద్రయ్య,గంగదారి కృష్ణ,గద్దె శివాని,గద్దె విజయ,పోరుబోతుల అనూష, పసుపుల కలమ్మ,పోరుబోతుల పద్మ,రంగ చిత్తం కుమార్,గద్దె రాజు,పసుపుల అరుణ్, భాగ్యమ్మ ,ఉపేందర్,ఉమారాణి,గాడి లక్ష్మి,కృష్ణ, బాలమణి ,గంగదారి దాసు,పోరుబోతుల కృష్ణ,దొడ్డి మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

# టీజేయు జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్ డిమాండ్

**జర్నలిస్ట్ అంటే ఉన్న సమస్యను ఉన్నట్లుగా నిర్భయంగా వేలికి తీసి రాసే విధంగా ఉండాలి**

**పోతుల దిలీప్ యాదవ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 16 తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయు ) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగిన సమావేశం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ మాట్లాడుతూ జర్నలిస్ట్ అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలి ఉన్న సమస్యలను వెలికి తీసి ఉన్నది ఉన్నట్లుగా నిర్భయంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా జర్నలిస్టు పనిచేయాలని ఆయన అన్నారు అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు మహబూబాబాద్ జిల్లాలో బిలో ప్రాపర్టీ కింద అరులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మప ాబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల గోవర్ధన్ యాదవ్ ఉపాధ్యక్షులు దొంతు నరసయ్య సహాయ కార్యదర్శి మట్ల కిషోర్ కోశాధికారి చిలకామారి గురు ప్రసాద్ పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు అసలే అరకొర వేతనాలు అందులో కోతలా?

**వేతనాలను తగ్గించడం సరికాదు సిఎం రేవంత్ రెడ్డికి లేఖ పంపిన మద్దెల దినేష్**



జనసముద్రం న్యూస్ : మార్చి 16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చిందని, ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025తో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కాలపరిమితి ముగిసిందని దీంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి జీవో ఆర్‌టి 69, తేదీ 1.2.205 రోజున 30,955 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపునకు పరిపాలన మంజూరు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారని దీంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా మరో ఏడాది పాటు ఉద్యోగంలో కొనసాగవచ్చని సంతోషిస్తూ హార్షం వ్యక్తం చేస్తున్నామని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దెల దినేష్ మునిసిపల్ కార్మికుల ఉద్యోగుల వేతనాలలో కోతలు విదించడం సరికాదని, జి.ఓ 69ని సవరించాలని 25% వేతనాలు పెంచాల్సింది పోయి కొత విధించడం ఏమిటి అని ప్రశ్నిస్తూ లేఖను (ఎక్స్) ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేసారని తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలను ప్రభుత్వం పెంచలేదని, ఈ సంవత్సరం అయినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, సబార్డినేట్ ఉద్యోగుల వేతనాలను సవరించిందని, ఈ క్రమంలో ప్రస్తుతం తీసుకున్న వేతనాల కంటే దాదాపు 25 శాతం తగ్గిస్తూ ప్రజారోగ్య కార్మికులు కాని వారికి 15,600, పీహెచ్‌వర్కర్లు, డ్రైవర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ల వేతనాలను ఒకే కేటగిరిలో 16,600 రూపాయలుగా నిర్ణయించిందని, ఈ వేతనాలతో ఉద్యోగులను తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసిందని, ప్రస్తుతం వారు 19,600, 20,950, 21,950 వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. అయితే తాజాగా విడుదలైన ఈ జీవోతో తమ వేతనాలతో 25% శాతం కోత పడిందంటూ వారు ఆందోళన చెందుతున్నారన్నారు.అసలే వారికి అరకొర వేతనం అంటే అందులో కోతలువిధించడం ఎంతవరకు సమంజసం అని అగ్రహం వ్యక్తం చేసారు. ఏ ప్రభుత్వం అయినా అవుట్ సోర్సింగ్ కార్మికులకు, ఉద్యోగులకు కాని వేతనాలు ఎంతో కొంత పెంచే ప్రయిత్నం చేస్తుంది కాని కోత విధించదు అని హితువు పలికారు.పెద్దపల్లి జిల్లా విషయానికస్తే రామగుండం నగరపాలక సంస్థలో 573 మంది అవుట్ సోర్సింగ్లో పనిచేస్తుండగా ఇందులో నాన్ పీహెచ్ క్యాటగిరిలో వర్కర్లు 121 పనిచేస్తున్నారని కొత్త జీవో ప్రభావం ప్రతి కార్మికుడి పై పడనుందని, ప్రస్తుతం పొందుతున్న వేతనాలలో నుండి 1000 నుంచి 12వేల వరకు తగ్గడం జరుగునున్నదన్నారు.దింతో కార్పొరేషన్ ఉద్యోగులు, కార్మికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తాన్ బాద్ 74, మంథని లో 78, రామగుండంలో 573, పెద్దపల్లి లో 154 మంది ఉన్నారు వారి పైన తీవ్ర ప్రభావం పడునుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిత్యం ప్రజలతో మమేకమై, ఆరోగ్యాలను ఫణంగా పెట్టి దుమ్మూ ధూళి, చెత్తాచెదారంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో కోత విధించడం అన్యాయమని వారు హెచ్చరించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రం జీతభత్యాలను పెంచుతున్న ప్రభుత్వం విరి పట్ల ఎందుకింత వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. రోజురోజుకు పెరుగుతున్న ఇంటి అద్దెలు, నిత్యావసర వస్తువుల ధరలు, స్కూల్ ఫీజులు, వైద్య ఖర్చులు ఆకాశాన్ని అంటుతుంటే అవి భరించలేక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పటికైనా మా బ్రతులు మారయా అని ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశతో ఏళ్ల తరబడి అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని, వారి వేతనాలను పెంచాలే తప్పా సవరించడం ఎంత వరకు సమంజసం అని హెచ్చరించారు.వేతనాలను తగ్గించడం మతిలేని చర్య అని, మున్సిపాలిటీల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న డ్రైవర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్ల వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం 25 శాతం తగ్గించడం మతిలేని చర్య. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలను పెంచకుండా భారీగా కోత విధించడం ఎంతవరకు సమంజసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని, వేతనాలు పెంచాలన్నారు. వేతనాలు తగ్గించడం అనేది ఒక దుర్మార్గం అయిన చర్య అని, మున్సిపాలిటీల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి చెత్తలో పనిచేస్తున్న కార్మికులకు ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచి వారి క్షేమం మరియు సంక్షేమం కోరుతుంది, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలను తగ్గించి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో అలోచన చేసి ప్రభుత్వం వారి పట్ల సానుకూలధోరణితో ఆలోచించి తగ్గించిన వేతనాలను సవరించడంతోపాటు ప్రస్తుతం ఉన్న వేతనాలను 25 శాతం పెంచాలని దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ఘట్కేసర్ లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.16) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపల్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని,ఒక దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,కీసర గుట్ట ఆలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,పార్టీ ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్,సీనియర్ నాయకులు మేకల సునీల్ కుమార్,సురేష్ నానవత్,గడీల సంజీవ రెడ్డి,నాయకులు కడపోల్ల రాజు,శ్రీకాంత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

### -బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.16)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-శాసనసభలో ప్రజా స్వామ్య విలువలకుపాతరేస్తూ,నిరాధార ఆరోపణలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణ మని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ యువ నాయకులు,జె వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యషీల్ గౌడ్ అన్నారు.రాష్ట్ర ప్రజలు,రైతులు,వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసిన జగదీశ్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమే అన్నారు.జగదీష్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభనుంచి సస్పెండ్ చేశారని,స్పీకర్ పట్ల జగదీష్ రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు.నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ఆళ్లపాడు గ్రామంలో మహిళ అనుమానాస్పత మృతి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఆదివారం, మార్చి 16:- బోనకల్ మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో జరీనా బేగం వైఫ్ ఆఫ్ మస్తాన్ శనివారం అనుమానస్పృతంగా మరణించింది. ఈమెకు ఇద్దరు కుమారులు, 11 సంవత్సరాల క్రితం జరిన బేగం వివాహం షేక్ మస్తాన్ తో జరిగింది. భర్త అయినా మస్తాన్ సన్నాఫ్ నాగుల్ మీరా, అత్త మహబూబ్బి అదనపు కట్నం కోసం ఏడు సంవత్సరాల నుండి భౌతికంగా, మానసికంగా వేధిస్తూ ఉండేవారు. పలుమార్లు పుట్టింటికి పంపించడం జరిగింది. అదే క్రమంలో వరకట్నం కింద 70,000 వేల రూపాయలు మస్తాన్ కి ఇవ్వటం జరిగింది. షేక్ మస్తాన్ ఏడు సంవత్సరాల నుండి మద్యానికి బానిసగా మారి అదనం కట్నం కోసం వేధించడమే కాకుండా అదే గ్రామంలో వేరే మహిళ తో అక్రమ సంబంధం పెట్టుకుని షేక్ జరీనా బేగం ను శారీరకంగా, మానసికంగా వేధిస్తూ ఉండేవాడు. శనివారం రోజున జరీనా బేగం అనుమానాస్పదంగా మరణించడం జరిగింది. తమ కూతురు మరణానికి కారణం అయినా తమ అల్లుడు షేక్ మస్తాన్, ఆమె తల్లి మెహబూబ్ ని చట్టపరమైన చర్య తీసుకుని తమకు న్యాయం ఆమె తల్లిదండ్రులు కేసు పెట్టడం జరిగింది. బోనకల్ ఎస్ఐ మధుబాబు కేసు తీసుకొని విచారణ జరుపుతున్నారు.



## అమ్మ పేరుతో 6 వేల మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 16

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జమండ్లపల్లిలో డీఎంహెచ్వో అంబాల అంబరీష అమ్మ అంబాల దుర్గమ్మ సంవత్సరికం సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారికి మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న .ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ..... పర్యావరణ పరిరక్షణ కోసంమే నా జీవితాన్ని అంకితం చేసి 33 సంవత్సారాలు సేవా రంగంలో ఉంటు 17 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతు. నాటిన మొక్కలను బ్రతికిస్తు. అన్ని సందర్భాల్లో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని ప్రతిన భుని ఈ రోజు వరకు 6 వేల మొక్కలు ఇచ్చానని చెప్పారు.నేను ఇచ్చిన మొక్కను వారి ఇంటి ఆవరణంలో మొక్కను నాటి ఆ ఫోటో పెట్టారని రాబోయే భావితరాల కోసం నేను చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ కూడ మీ వంతు ప్రోత్సాహానికి ఇస్తారని కోరుకుంటున్నాను కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహా వైభవంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి రథోత్సవము (జాతర)

### ప్రధాన వీధులలో ఊరేగింపు

### మహిళా కోలాట బృందాలచే నృత్యాలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.16)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లిలో ఆదివారం రోజున శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రథోత్సవం (జాతర) మహా వైభవంగా జరిగింది.స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శోభాయంగా అలంకరింపజేసిన రథంలో స్వామి-అమ్మ వార్ల నూతన ఉత్సవ విగ్రహాలను అదిష్టింప జేశారు.డప్పు,వాయిద్యాలు మోగిస్తుండగా,మహిళా కోలాట బృందాలు ప్రత్యేక నృత్యాలు చేస్తుండగా,ఆలయ కమిటీ ప్రతినిధులు రథం ముందు నడుస్తుండగా పట్టణ పురవీధులలో ఊరేగించారు.ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నేతలు సామ మధు సూదన్ రెడ్డి,తడక వెంకటేష్,పాక మల్లేష్ యాదవ్,భారత లవ కుమార్,మాజీ కౌన్సిలర్ భానుమతి తోపాటు మెరుగు శశికళ,కుక్క కుమార్,గునిగంటి వెంకటేష్,తదితరులు స్వామి వారిని సందర్శించి దర్శించుకున్నారు.మహిళలు మంగళ హారతులతో స్వామివారిని స్వాగతించి,దర్శించుకున్నారు.ప్రధాన కూడళ్లలో కోలాట బృందాలు ప్రత్యేక భంగిమలో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంకం వినోద్,పద్మశాలి మహాజన సంఘం ఉపాధ్యక్షుడు మురళి,ఆలయ ధర్మకర్తలు వేషాల మురళి,పెద్దల ముత్యాలు,



బాలాజీ,చేరాల సుధీర్,మహేందర్,శ్రీకాంత్,సుభాష్,పొన్నెమోని కావ్య,తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయంలో జరిగిన స్వామివారి చక్రవరీసేవా కార్యక్రమంలో భక్తజనులు అధికంగా స్వామిని దర్శించుకుని,దీపరాజ్యం చేశారు.దీంతో ఆలయం, ప్రాంగణం భక్తజనుల తో కిటకిటలాడింది.



## ఘనంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.16)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ జన్మదినం సందర్భంగా పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామివారి ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలను బీబీనగర్ మండలంలోని గిరిజన లంబాడి సోదరులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల పరిధిలోని గిరిజన లంబాడి సోదరులు అందరూ పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం




జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపెట మండలం మార్చ్ 16మెదక్ జిల్లా వజ్జ బాలమల్లవ్వ భర్త యెల్లయ్య వయసు 54 సంవత్సరాలు నిజాంపేట మండలం రజక్‌పల్లి గ్రామానికి చెందిన బాలమల్లవ్వ తేదీ 10.03.2025 నాడు సూరారం భాగీర్తిపల్లి లో బీరప్ప జాతర ఉందీ అని బందువుల ఇంటికి వచ్చింది. తేదీ 13.03 2025 నాడు మధ్యాహ్నం 10 గంటలకు బీరప్ప గుడికి వెళుతున్నా అని చెప్పి వెళ్ళింది. కాని అక్కడికి వెళ్ళలేదు చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచుకి లభించలేదు. కొడుకు వజ్జ శ్రీరామ్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరంపెట ఎస్ఐ నారాయణ తెలిపారు.ఆచూకీ లభించినవారు క్రింద ఉన్న ఫోన్ నంబర్ లని సంప్రందించగలరు.ఎస్ఐ, 8712657937 పోలీస్ స్టేషన్,8812657894



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మద్దిరేవుల రమేష్ రెడ్డి

రామాపురం జనసము ద్రం మార్చి 16 అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లోనివాల్మీకి పురానికి చెందిన నల్లబోతుల సుబ్బరాయుడు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదిస్తున్న లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి సరస్వతి పల్లె సింగల్ విండో మాజీ అధ్యక్షుడు %ూ%. పెద్దిరెడ్డి. యువ నాయకులు అయోధ్య పురం పవన్ కుమార్ రెడ్డి, సుబ్బరాయుడు బంధుమిత్రులు పాల్గొన్నారు



## ఇది జగన్మాత ఆదేశం : పవన్

జనసముద్రంన్యూస్, మార్చి 16.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపేలా ఈ ట్వీట్ ఉంది. 'ఉత్తరాదిన ఉన్న హిమాలయాల్లో 'పరమశివుని' కైలాసం ఉంది. దక్షిణాదిన ఆయన కుమారుడు 'మురుగన్' నివాసం ఉంది. వారు వెలిసి ప్రదేశం ఈ భారతదేశం. ఇది జగన్మాత ఆదేశం.' అని పేర్కొన్నారు. అయితే ఉత్తర, దక్షిణాదికి ఎలాంటి తేడా లేదని, భారతదేశం ఒక్కటేనని చెప్పేందుకే పవన్ కళ్యాణ్ ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది.





## మానవతా ఆధ్వర్యంలో గంగమ్మ దేవస్థానం నకు మైక్ అంప్లిఫైర్ వితరణ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 16 లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన అనంతపురం గంగమ్మ తల్లీ దేవస్థానంలో ఉచితంగా మానవతా సేవాసంస్థ దాతల సహాకారంతో 18000/- మైక్ అంప్లిఫైర్ కార్యనిర్వహణ అధికారి కె శ్రీనివాసులు కు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, లక్కీరెడ్డిపల్లి మండల అధ్యక్షలు డాక్టర్ ఎస్ యమ్. డి షఫి నాయక్, కన్వీనర్ ఏ శివయ్య, కార్యదర్శి ఏ రామచంద్ర కోశాధికారి రవికుమార్, మానవతా జిల్లా కమిటీ సభ్యులు పక్కిరయ్య, వెంకీ, ఈ ఓ కే శ్రీనివాసులు, ఆలయ పూజారిచెల్లు గంగరాజు. పాల్గొన్నారు. ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ జాతరలో మానవతా సేవలు ఉచిత మజ్జిగ, త్రాగునీరు, పూల అలంకరణ అభిన %శీ%దనీయం. మానవతా సభ్యుల సేవలను ఈ వో గారు ప్రశంసిస్తూ. మానవతా తో పాటు భక్తుల కోసం జాతర లో విలేకరులు ఉచిత త్రాగు నీరు, మజ్జిగ పంపిణి చేసారన్నారు. అమ్మవారి సన్నిధి లో మానవతా సభ్యులను దుస్సాలువ, పూలదండ తో సన్మానించారు



## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మార్చి 16,వెల్దుర్తి, మాచర్ల.

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పల్నాడు జిల్లా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. ఆయన త్యాగం చిరస్మరణీయం. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస హరిజనోద్ధరణకు జీవితాంతం కృషి చేశారు. కావున ఆయన ఆశయ సాధన కోసం అందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.



## పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాట్ జామెంట్రీ బాక్స్ పెన్నులు పెన్సిల్లు స్కేలు పంచిన ప్రభు చారిటబుల్ ట్రస్ట్

దొనకొండ మార్చి 16 జన సముద్రం : మండలంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రభువు చారిటబుల్ ట్రస్ట్ ఆదిమూలపు ప్రభుదాస్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు పరీక్షల్లో విద్యార్థులంతా అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఏడాది పాటు కఠోర శ్రమతో చదివారని మంచి ఫలితాలు సాధించాలని ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆందోళనకు గురికా వద్దన్నారు ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదే అన్నారు ప్రశాంతంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు

# చాపకూడుతో కుల రహిత పాలనకు నాంది పలికిన గడ్డ పల్నాడు.

**-పల్నాడు పౌరుషాలకే కాదు.. సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు.**





మాచర్ల , జనసముద్రంన్యూస్, మార్చి 16.

13వ శతాబ్దంలో చాపకూడు సిద్ధాంతంతో కుల రహిత పాలనకు ఆనాడే మంత్రి బ్రహ్మనాయుడు శ్రీకారం చుట్టారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. ఆదివారం గురజాల నియోజకవర్గంలోని గామలపాడు గ్రామంలో కొలువుదీరిన గురజాల రాజ్యం శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి పురాతన ఆలయం పునఃప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేద పండితులచే ఆశీర్వాచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పల్నాడు అంటే పౌరుషలకే కాదు.., సాంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు అని గుర్తు చేశారు. అటువంటి సంస్కృతిని కాపాడేందుకు,పురాతన ఆలయాన్ని పునరుద్ధరించడానికి టిటిడి పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పూనుకోవడం హర్షనీయమన్నారు. గురజాల రాజ్యం మంత్రి నాయకురాలు నాగమ్మచే నిర్మించి, పూజలు అందుకున్న ఆ పరమేశ్వరుని దర్శించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పల్నాడు వారసత్వ సంపదను కాపాడుకోవడానికి పెద్దలు సూచించిన ప్రతిపాదనలను నెరవేర్చడానికి తాను ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. అలానే పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు నిరంతర కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి బిడ్డపై ఉంది!శతాబ్దాల చరిత్ర ఉన్న పల్నాడును కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ గడ్డమీద పుట్టిన ప్రతి బిడ్డపై ఉందని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. ఆలయ ప్రవేశం అన్ని కులాలకు కల్పించిన, సమానత్వపు చరిత్ర కూడా పల్నాడుదేనని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి ఘనమైన చరిత్రను పునర్నిర్మించేందుకు ప్రతి ఒక్కరు ఇటుక ఇటుక పేర్చి భావి తరాలకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నన్నూరు నర్సిరెడ్డి, తాళ్లాయపాలెం శివ క్షేత్రం పీఠాధిపతి శివ స్వామి, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పీఠాధిపతులు, పలువురు స్వామీజీలు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి అద్వితీయంగా పట్టాభిషేకం

**-హట్టహాసంగా వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ**

**-టీడీపీకి నిబద్ధతో సేవలు అందించింది వడ్డెర్లే**

**-ఎమ్మెల్యే జూలకంటి**

**-నా గెలుపులో వడ్డెర్ల పాత్రను ఎన్నడూ మరవను**

**- ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు**



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 16.మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కూడలి నందు నూతనంగా నిర్మించిన వడ్డెర్ల ఆత్మగౌరవం వడ్డెర ఓబన్న విగ్రాహావిష్కరణ కార్యక్రమం ఆదివారం హట్టహాసంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులకు వడ్డెర సాధికార సంఘం ఆధ్వర్యంలో స్థానిక పార్క్ సెంటర్ నుంచి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓబన్న విగ్రహం వరకు అడుగడుగునా జన నీరాజనాల నడుమ ర్యాలీ తీశారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణలు, భారీ జయజయ ధ్వానాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, వడ్డెర్ల ఆత్మగౌరవం స్వర్గీయ ఓబన్న నూతన విగ్రహావిష్కరణోత్సవం కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ చైతన్య సదస్సులో ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. టీడీపీకి నిబద్ధతో సేవలు అందించింది వడ్డెర్లే -ఎమ్మెల్యే జూలకంటితెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి పార్టీకి వెన్నుదండుగా నిలవడమేకాకుండా ఎంతో నిబద్ధతో పనిచేసింది వడ్డెర సామాజికవర్గీయులేనని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తు చేశారు. తన గెలుపులో ప్రముఖ పాత్ర పోషించిన వడ్డెర సామాజికవర్గాన్ని అన్ని విధాలుగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. టీడీపీ అంటేనే మా పార్టీ.., పార్టీ అంటే మేమే అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర సామాజికవర్గం 2024 సాధరణ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేశారని స్పష్టం చేశారు. చరిత్రలో చిరస్మరణీయుడైన తెలుగు రత్నం ఓబన్న వారసులుగా ఉన్న వడ్డెర్లకు తెలుగుదేశం ద్వారానే రాజకీయ ప్రాధాన్యత దక్కుతోందిన ఆయన భరోసా ఇచ్చారు. సామాజికవర్గాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీలో వడ్డెర్లకు కచ్చితంగా సముచిత స్థానం ఉంటుందని ఆయన చెప్పారు. రాజకీయ రిజర్వేషన్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తనవంతుగా తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. -నా గెలుపులో వడ్డెర్ల పాత్ర ఎన్నడూ మరవను %-% ఎంపీ లావునరసరావుపేట ఎంపీగా రెండు పర్యాయాల విజయంలో వడ్డెర్ల పాత్ర ఎంతో కీలకమని లావు శ్రీ కృష్ణదేవరాయలు గుర్తు చేసుకున్నారు. శరీరాన్నే ఆయుధంగా మల్చుకుని ఓబన్న చేసిన స్వాతంత్ర్య పోరాటం అందరికీ ఆదర్శమన్నారు. రాజకీయ ప్రాధాన్యతతో పాటు క్వారీల్లోనూ, ఇసుక రవాణలో వడ్డెర సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించడంలో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అలానే సత్రశాల నందు వడ్డెర సామాజికవర్గం నూతనంగా నిర్మించిన సత్రానికి నిధులు మంజూరు చేసి, అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ లావు భరోసా ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు ఎదగేలా కావాల్సిన సబ్సిడి రుణాలను బ్యాంకు ద్వారా అందించడంలో తనవంతు సహకారం ఉంటుంది ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాచర్ల నడిబొడ్డున వడ్డెర్ల ఆత్మగౌరవాన్ని సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్రాధ్యక్షుడు ఎం.ధారు నాయక్, తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నర్సింహారావు, వడ్డెర సాధికార సంఘం పెద్దలు, నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి

జనసముద్రంన్యూస్, మార్చి 16, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో స్వాతంత్రం సమరయోధులు, కీర్తిశేషులు పొట్టి శ్రీ రాములు యొక్క చిత్ర పటానికి పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు. పుట్టింది 16 మార్చి 1901, నెల్లూరు జిల్లా. వృత్తి స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి 15 డిసెంబర్ 1952 (ఉపవాస దీక్షలో) వారి యొక్క ప్రాణాలను కోల్పోయినట్లు, స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పిలుపు మేరకు భాగస్వామ్యమైనారు. హరిజనొద్ధరణ కోసం సేవ చేశారు. తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది.1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రతి సంవత్సరం మార్చి16న ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదల ఎలా ఉండాలో నేర్పుతుంది. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి మనం గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించాలని నేటితర యువతీ యువకులకు ఆదర్శప్రాయుడని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి.సత్తి రాజు , వెల్ఫేర్ ఆర్ ఐ ఎల్. గోపీనాథ్ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.









## రామాపురం మండలం

## ,నీలకంఠ రావు పేట లో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం

**100 రూపాయలకే,!5,00,000 లక్షల ప్రమాద భీమా అందిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ!**

**ఐ టీడిపి ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి**

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 16 రామాపురం నీలకంఠరావుపేట గ్రామంలో ఇంతకు మునుపు టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్డులు చేసుకున్న కార్యకర్తలందరికీ పంపిణీ కార్యక్రమం రాయచోటి నియోజకవర్గం ఐటీడీపీ ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామనిప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వంద రూపాయలకే ఐదు లక్షల ప్రమాద బీమా ఇస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశాడు అలాగే మనదేశంలో ఎక్కడ ?100 కు 5 లక్షల ప్రమాదా అభయం ఇచ్చేటటువంటి పార్టీ లేదు అని తెలియజేశాడు తెలుగుదేశం పార్టీకి, మంత్రి రాంప్రసాద్‌బిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పాడు ఈ ఈ కార్యక్రమంలో నీలకంఠ రావు పేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు:, పెంచల్ రెడ్డి. నియాజ్, భాషావల్లి, ఇషాక్, సయ్యద్ పీర్, ముజాహిదీన్, సిరాజ్, అబ్బు, యజాష్, ఆదిల్, వెంకటాద్రి, కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది

## విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రకు తరలిరండి : వడ్డే మధుసూదన్ రావు

జనసముద్రం న్యూస్, మార్చి 16, దుర్గి, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా.



అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపు మేరకు మార్చి నెల 19వ థతేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ఉదయం 10 గంటలకు జరిగే అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయండి అని పల్నాడు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వడ్డే మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. కావున పల్నాడు జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న అగ్రిగోల్డ్ కస్టమర్స్ మరియు ఏజెంట్స్ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయగలరని కోరడమైనది.

## పెట్రోల్ ధరలు తగ్గించాలి అంటున్న మాల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి.

జన సముద్రం న్యూస్ దుర్గి, మార్చి 16.



నేడు రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కన్నా పెట్రోల్ ధరలు అధికంగా ఉన్నాయి, అరుణాచల్ ప్రదేశ్ లో రూ 92, ఉత్తర ప్రదేశ్ లో రూ 93, గుజరాత్ లో రూ.94 గా ఉన్నాయి. జనసేన పార్టీ అధ్యక్షులుగా మీరు విమర్శిస్తున్న తమిళనాడు రాష్ట్రంలో రు 101 గా, తమిళనాడు రాష్ట్రం నుండి విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో ,రాష్ట్రంలో నేడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కీలక పాత్ర ప్రోత్సహించిన జనసేన పార్టీ అధ్యక్షులుగా మరియు కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా విధులు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ కి చిన్న విన్నపం మన రాష్ట్రంలో పెట్రోల్ ధరలు రు 109, ఉన్నాయి . రాష్ట్ర ప్రజానీకం తరపున ఈ పెట్రోల్ ధరలపైన సమీక్షించి ధరలను ఇతర రాష్ట్రాల కన్న మన రాష్ట్రంలో పెట్రోల్ ధరలను నియంత్రించవలసిది గా కోరుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం.





## ప్రతి ఆదివారము గంగమ్మకు వందల్లో బోనాలు వేళల్లో భక్త జనాలు వస్తున్నారు

**కార్యనిర్వాహణాధికారి కే శ్రీనివాసులు**

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 16

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలిసిన అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థా నానికి ప్రతి ఆదివారం వందల్లో బోనాలు వేళల్లో భక్త జనాలు వచ్చి దర్శించుకుంటున్నారని కార్య నిర్వహణ అధికారి కే శ్రీనివాసులు తెలియజేశాడు ఆయన మాట్లాడుతూ ఆదివార మే కాకుండా మంగళ బుధ, గురువారాల సైతం గంగమ్మ భక్తులు ఎక్కువగానే వస్తున్నారని అలాగే ఈసారి గంగమ్మ జాతర విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశాడు వారాంతంలో కూడా దేవాలయం నందు కొత్తగా విఐపి దర్శనానికి వచ్చేటటువంటి వారికి వంద రూపాయలు టికెట్ కేటాయించడం జరిగిందని చాలామంది వంద రూపాయలు దేవస్థానానికి టికెట్ రూపంలో ఇచ్చి గంగమ్మను దర్శించుకుంటున్నారని తెలియజేశారు టికెట్ల రూపంలో వచ్చేటటువంటి డబ్బును దేవాలయం అభివృద్ధికి కేటాయిస్తామని తెలియజేశాడు





## ఘనంగా జరిగిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

జనసముద్రంన్యూస్, మార్చి 16, పల్నాడు జిల్లా, మాచర్ల,

వెల్దుర్తి.16-3-2025న మాచర్ల పట్టణం లోని వేంకటేశ్వర మహల్ సెంటర్ వద్ద వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కొమెర అనంతరాములు,కొమెర శివ,వడ్డే వెంకన్న, ఓర్సు క్రాంతి ,తన్నీరు శ్రీనివాసరావు, తిరుమల కొండ, నరసింహారావు, మంజుల అంజి, మంజుల వెంకటేశ్వర్లు తో పాటు పలువురు వడ్డెర కులస్తులు అందరూ కలిసి పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి తన సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆత్మగౌరవానికి అద్వితీయంగా పట్టాభిషేకం

**అట్టహాసంగా వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ**

**-టీడీపీకి నిబద్ధతో సేవలు అందించింది వడ్డెర్లే**

**-ఎమ్మెల్యే జూలకంటి**

**-నా గెలుపులో వడ్డెర్ల పాత్రను ఎన్నడూ మరవను**

**- ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు**



జనసముద్రంన్యూస్, మార్చి 16, మాచర్ల.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కూడలి నందు నూతనంగా నిర్మించిన వడ్డెర్ల ఆత్మగౌరవం వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం హట్టహాసంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధులకు వడ్డెర సాధికార సంఘం ఆధ్వర్యంలో స్థానిక పార్క్ సెంటర్ నుంచి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓబన్న విగ్రహం వరకు అడుగడుగునా జన నీరాజనాల నడుమ ర్యాలీ తీశారు. అనంతరం వేదమంత్రోచ్చరణలు, భారీ జయజయ ధ్వానాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, వడ్డెర్ల ఆత్మగౌరవం స్వర్గీయ ఓబన్న నూతన విగ్రహావిష్కరణోత్సవం కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ చైతన్య సదస్సులో ముఖ్య అతిధులు పాల్గొని మాట్లాడారు. టీడీపీకి నిబద్ధతో సేవలు అందించింది వడ్డెర్లే -ఎమ్మెల్యే జూలకంటితెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి పార్టీకి వెన్నుదన్నుగా నిలవడమేకాకుండా ఎంతో నిబద్ధతో పనిచేసింది వడ్డెర సామాజీకవర్గీయులేనని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తు చేశారు. తన గెలుపులో ప్రముఖ పాత్ర పోషించిన వడ్డెర సామాజీకవర్గాన్ని అన్ని విధాలుగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. టీడీపీ అంటేనే మా పార్టీ.., పార్టీ అంటే మేమే అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర సామాజీకవర్గం 2024 సాధరణ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేశారని స్పష్టం చేశారు. చరిత్రలో చిరస్మరణీయుడైన తెలుగు రత్నం ఓబన్న వారసులుగా ఉన్న వడ్డెర్లకు తెలుగుదేశం ద్వారానే రాజకీయ ప్రాధాన్యత దక్కుతోందిన ఆయన భరోసా ఇచ్చారు. సామాజీకవర్గాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీలో వడ్డెర్లకు కచ్చితంగా సముచిత స్థానం ఉంటుందని ఆయన చెప్పారు. రాజకీయ రిజర్వేషన్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తనవంతుగా తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. -నా గెలుపులో వడ్డెర్ల పాత్ర ఎన్నడూ మరవను : ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలునరసరావుపేట ఎంపీగా రెండు పర్యాయాల విజయంలో వడ్డెర్ల పాత్ర ఎంతో కీలకమని లావు శ్రీ కృష్ణదేవరాయలు గుర్తు చేసుకున్నారు. శరీరాన్నే ఆయుధంగా మల్చుకుని ఓబన్న చేసిన స్వాతంత్ర్య పోరాటం అందరికీ ఆదర్శమన్నారు. రాజకీయ ప్రాధాన్యతతో పాటు క్వారీల్లోనూ, ఇసుక రవాణలో వడ్డెర సామాజీకవర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించడంలో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అలానే సత్రశాల నందు వడ్డెర సామాజీకవర్గం నూతనంగా నిర్మించిన సత్రానికి నిధులు మంజూరు చేసి, అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ లావు భరోసా ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు ఎదగేలా కావాల్సిన సబ్సిడి రుణాలను బ్యాంకు ద్వారా అందించడంలో తనవంతు సహకారం ఉంటుంది ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాచర్ల నడిబొడ్డున వడ్డెర్ల ఆత్మగౌరవాన్ని సగర్వంగా నిలబెట్టేందకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్రాధ్యక్షుడు ఎం.ధారు నాయక్, తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నర్సింహారావు, వడ్డెర సాధికార సంఘం పెద్దలు, నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత టైలరింగ్ కుట్టుమిషన్లకు ,శిక్షణ కొరకు నమోదు చేసుకోండి

**చైర్మన్: పాణ్యం .సుబ్రమణ్యం స్వామి**









ముక్కా వారి పల్లి, జీవనజ్యోతి కార్యాలయం బీ మార్చి :17 జన సముద్రం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో పాపిరెడ్డిపల్లి, రాళ్లచెరువు పల్లి ,పెద్దఓరంపాడు మూడు ప్రధాన గ్రామాల మధ్యన అప్పారావు సర్కిల్, కాశి నగరం, జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్: పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి వారువారి కష్టార్జితం తొను దాతల సహాయం తొ నూ ఉచితంగా అందించబోవు టైలరింగ్ కుట్టు మిషన్లను అర్హత కలిగిన వారు నమోదు చేసుకో గలరని జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం. రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు వివరాలలోకి వెళితే మగవారు తోడు లేకుండా ఒంటరి గా చిన్న పిల్లలతో జీవన మార్గం భారమైన పేద కుటుంబాల వారికి, ఓ ంటరీ మహిళా లు జీవనం కొరకు అండగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్లను ఉచితంగా అందజేయుటకు ఉచితంగా శిక్షణ అందించి శిక్షణ పొందిన వారికి అందజేయనున్నట్లు అర్హత కలిగిన వితంతు మహిళలు అవివాహిత మహిళలు, చిన్న వయస్సులో భర్తను కోల్పోయి జీవనం కొనసాగించుటకు ఇబ్బంది పడుతున్న పేద మహిళలకుగొప్ప అవకాశం అర్హత కలిగిన వారు నమోదు చేసుకోగలరని ఎలాంటి రూపాయి గాని రొక్కం గాని చెల్లించరాదని పూర్తిస్థాయిలో ఉచితం ఉచితం సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ జీవనజ్యోతి ఆనంద నిలయం (ముక్కా వారి పల్లి మెయిన్ రోడ్డుప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన )ఆఫీస్ మహిళా మేనేజర్బీ 8688069374,7382868619,9030068619,8501005384, 9703105755,7386101853ఆశ్రమం బృందం ఎవరైనా డబ్బులు వసూలు చేయుటకు ప్రయత్నిస్తే క్రింద చూపబడిన ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయవలెను నిత్య సేవకులు చైర్మన్: సుబ్రహ్మణ్యం స్వామి 9030068619,7382868619, ఫిర్యాదు వాస్తవం అని పరిశీలించి, ఆశ్రమంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించి ఆశ్రమం నుండి తొలగించబడును.

# పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయండి అందరికీ శుభాకాంక్షలు

**యనమల మదన్మోహన్**




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ , మార్చి 16:

లక్కిరెడ్డిపల్లి మండలంలో 10వ తరగతి రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రశాంతంగా రాయాలని మండల టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్ పిలుపునిచ్చారు. 17న సోమవారం( నేటి ) నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. పరీక్షలు బాగా రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ "మీ అందరికీ నా ఆశీస్సులు" అలాగే శుభాకాంక్షలు తెలియజేశాడు మీరు అందరూ ప్రశాంత వాతావరణంలో ఉండాలి. ఎటువంటి సమయంలోనూ ఒత్తిడికి లోను కావద్దు. ఒత్తిడికి గురి కావడం వల్ల బాగా తెలిసిన జవాబు సైతం మరిచి పోయే అవకాశం ఉంటుంది. ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా, స్థైర్యంగా పరీక్షలు రాయండి. . పరీక్షా విధానం పలుమార్లు ఆ విధానంలో ముందస్తు పరీక్షలు రాశారని... కావున ఒత్తిడికి లోను కానవసరం లేదు. పరీక్షలకు అట్ట, హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్ మీతోపాటు తీసుకు వెళ్లాలి. "మీపై మీకు నమ్మకం, విశ్వాసం ఉంచుకోవాలి". పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో మీకు చదువు చెప్పిన గురువులకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించాడు

# పరీక్షాసమయంలో తల్లిదండ్రులకుచూసినలు.

**- ప్రముఖ విద్యావేత్త గత మూడు దశాబ్దాలపైగా విజయవంతంగా ఎన్నో వేల మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపినటువంటి ఆంధ్రప్రదేశ్ పాఠశాలల ఉపాధ్యక్షులు అయినటువంటి శ్రీ విక్టరీ నరసింహారెడ్డి గారు పరీక్షా సమయంలో తల్లిదండ్రులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తెలియజేయడమైనది**




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 15 జన సముద్రం న్యూస్పరీక్ష సమయాల్లో తల్లిదండ్రులకు సూచనలు.తమ ఇతర కార్యకలాపాలు తగ్గించుకోవాలి.తల్లి టీ.వి. సీరియల్స్ చూడటం మానేయాలి.ఇరుగమ్మలు, పొరుగమ్మల మీటింగులు పరీక్షల తర్వాతకి వాయిదా వేయాలి.తండ్రి వీలైనంత వరకు పరీక్షల సమయంలో పిల్లలకు అందుబాటులో ఉండాలి.ముఖ్యంగా అందరూ కలిసి భోజనం చేయాలి.టెన్షన్ గా ఉండే పిల్లల్ని ఆ సమయంలో, వారు తినే తీరుని బట్టి గమనించాలి. పరీక్షల టెన్షన్ ఉన్నవారు గబగబా తినేస్తారు. అలాంటి వారికి ధైర్యం చెప్పండి.పిల్లల చదువు విషయంలో తాము ఎంత ఖర్చు పెడుతున్నమో, ఎన్నికష్టాలు పడుతున్నమో, ఎన్ని అప్పులు చేసామో లాంటి విషయాలు పిల్లలముందు ముఖ్యంగా పరీక్షల సమయంలో చర్చించకూడదు. చర్చించినందువల్ల పిల్లల్లో ఒత్తిడి ఇంకా పెరుగుతుంది. తమకు తల్లిదండ్రులు ఎంతో ఖర్చుపెడుతున్నారని, తాము ఫెయిలైతే ఇదంతా వృథా అని, వారిని మోసం చేసినట్లవుతుందని, ఏదేదో ఊహించుకొని చివరకు ఆత్మహత్య లాంటి ఆలోచనలు వచ్చినవారు కూడా ఉన్నారు.మీ పిల్లలను ఎదురింటి పిల్లలు, పక్కింటి పిల్లలు, బంధువుల పిల్లల్తో పోల్చకండి.మీ పిల్లలను మీ మాటలతో,చేతలతో నిరుత్సాహ పరచకండి.పిల్లల్తో బాగా చదువు, బాగా రాయి అనటం కన్నా మాకు తెలుసు నువ్వు బాగా చదువుతున్నావు, బాగా రాయగలవు అనాలి. మాట్లాడే ప్రతిమాటలో పాజిటివ్ సందేశం ఇవ్వాలి.పరీక్ష సమయాల్లో మీ పిల్లల ఆహార విషయంలో అలక్ష్యం వద్దు. ఉదయం తప్పనిసరిగా పాలు, పల్లరసమో ఇవ్వండి.పరీక్షల సమయంలో తల్లిదండ్రులు పోషించే పాత్ర చాలా ఉంటుంది. పరీక్షలంటే భయపడే పిల్లలకు ప్రతి సంవత్సరం మనము జరుపుకునే పండుగ లాంటిదని మనోధైర్యం ఇవ్వండి.



# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా విద్యాధరణి మురళి ఎన్నిక

జనసముద్రం న్యూస్, మార్చి 16, మాచర్ల.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా విద్యాధరణి మురళి ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఏపీయూడబ్ల్యూజే సభ్యులు ఆయన ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యార్థుల్ని కూలీలుగా మారుస్తున్న వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకొని విధులనుండి తొలగించాలి

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 16

మంచిర్యాల జిల్లాలక్షెట్టిపేట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల హాస్టల్ విద్యార్థుల్ని లేబర్- కూలీలుగా మారుస్తూ, చదివించడం, చదువు చెప్పడం మానేసి కూలీ పనులకు పంపిస్తున్న ఎం జే పి హాస్టల్ వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి ఆల్కహాల్కు బానిసై, నిరంతరం మద్యం సేవిస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులని ఆశ చూపి, మచ్చిక చేసుకుంటూ తనను ఇంకెవరు ప్రశ్నించకూడదని విద్యార్థులను విలాసాలకు, జల్సాలకు బానిసలుగా చేస్తున్నాడు. ఏ రాజకీయ పార్టీ మీటింగ్ జరిగిన డబ్బులు తీసుకుంటూ పార్టీ మీటింగ్ లకు విద్యార్థులను పంపించడం, అలాగే ఫంక్షన్లు జరిగితే డబ్బులు తీసుకుంటూ విద్యార్థులను కూలీలుగా మారుస్తూ క్యాటరింగ్లకు పంపించడం వంటివి చేస్తూ వస్తున్నాడు గత నెల రోజుల నుండి దీనిపై విద్యార్థి సంఘాలు వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ ని ప్రశ్నిస్తే, మిమ్మల్ని ఏదైనా చేస్తాను, చంపిస్తాను అంటూ బెదిరింపులకు గురి చేస్తూ అందరి నోరులు మోపిస్తున్నాడు. ఇటువంటి వార్డెన్ ని వెంటనే విధులనుండి తొలగించాలని పలు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగుతున్నాయి. గతంలో డిస్టిక్ సబాడినేటర్ పురుషోత్తం నాయక్ కి పలుమార్లు వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ పై కంప్లైంట్స్ ఇచ్చినప్పటికీ, మంచిర్యాలలోని పక్క పక్కన ఇళ్లలో ఉండడంవల్ల,పరిచయాల వల్ల సన్నిహిత్యం వల్ల ఇతనిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. అలాగే వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ ఎన్ని తప్పులు చేసిన డిస్ట్రిక్ట్ సబాడినేటర్ పురుషోత్తం నాయక్ వెనక వేసుకోవడం, వార్డెన్ శ్రీనివాస్ కి సపోర్ట్ చేయడం వల్లే ఇతను చేసేటువంటి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది కాబట్టి జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వార్డెన్ బొడ్డు శ్రీనివాసుని విధుల నుండి , సస్పెండ్ చేసి, విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి



# కృతజ్ఞత లేకుండా బతకొద్దు.. నాగబాబుకు బండ్ల గణేష్ కౌంటర్!

## పిఠాపురంలో జనసేన గెలుపుకు..!! కర్త కర్మ క్రియ వర్మనె..??

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 15 జనసముద్రం న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ అమరావతి:-పిఠాపురంలో పవన్ గెలుపుకు తామే కారణమని ఎవరైన అనుకుంటే అది వారి కర్మ అంటూ నిన్న నాగబాబు చేసిన వ్యాఖ్యలపై నిర్మాత బండ్ల గణేష్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు.కృతజ్ఞత లేకుండా బతకడం మానవత్వాన్ని కోల్పోవడమే, ద్రోహంతో బతకడం మనుష్యత్వాన్ని నాశనం చేసుకోవడమే. ఒక మనిషి జీవితంలో కృతజ్ఞత ఎంత ముఖ్యమో, ద్రోహం ఎంత ప్రమాదకరో స్పష్టంగా తెలియజేస్తుంది. మనం ఎప్పుడూ కృతజ్ఞతతో జీవించాలి.. " అంటూ తన %ఙ% ఖాతాలో పోస్ట్ చేశారు బండ్ల గణేష్. దీంతో ఈ పోస్ట్ సంచలనంగా మారింది.జనసేన నేతల రియాక్షన్ ఏంటి?మెగా ఫ్యామిలీపై ఈగ వాలినా కూడా ఒంటి కాలిపై లేచే బండ్ల గణేష్ ఇప్పుడు ఏకంగా నాగబాబుకే కౌంటర్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ ట్వీట్ పై వర్మ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. గణేష్ మాట్లాడింది కరక్ట్ అంటూ పోస్టులు పెడుతున్నారు. మరికొందరైతే నాగబాబుకు భలే కౌంటర్ ఇచ్చావ్ అంటూ మెచ్చుకుంటున్నారు. దీనిపై జనసేన నేతలు ఎలా రియాక్ట్ అవుతున్నారు? అన్న అంశం ఆసక్తికరంగా మారింది. మునుముందు ఏమి జరుగుతుందో ఇంకా ఎంతమంది రియాక్ట్ అవుతారో వేచి చూద్దాం అంటూ చెప్పుకొస్తున్న ప్రాణాల అడ్డుపెట్టి ఓట్లు వేపించిన కార్యకర్తలు చెప్పుకొస్తున్నారు..



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి.

**– నమాజు లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి.**

జనసముద్రం న్యూస్ ,మార్చి 16. పుల్లలు చెరువు.మండలకేంద్రమైన పుల్లల చెరువులో ముస్లింల ఇఫ్తార్ విందులో ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదివారం పాల్గొన్నారు.మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .అనంతరం ముస్లిం లు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ముస్లింలను ఆ భగవంతుడు ఎల్లప్పుడూ కాపాడాలని ప్రార్థించాడు.రంజాన్ పండుగ సందర్భంగా సందర్భముగా ముస్లిం సోదరులు అకుంఠిత దీక్షతో ఉపవాసం ఉండడం గొప్ప విషయమా న్నారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు వుడుముల శ్రీనివాసరెడ్డి, భూమిరెడ్డి.సుబ్బారెడ్డి కుందూరు. ఉమామహేశ్వరరెడ్డి,చాపలమడు గు సర్పంచ్ తమ్మినేని. సత్య నారాయణ ెండ్డి,కొర్లకుంట. జానకీరఘు, లింగంగుంట్ల.రాములు,శరన్ రెడ్డి,గాలిరెడ్డి, ఽ.కాశయ్య, డి. హనుమంతరావు, వాసు, సుందర్ రావు, కంచర్ల దినేష్, భాస్కర్, బచ్చయ్య కె.ఏడుకొండలు,రామాంజి, జానకి,రామయ్య తదితరులు పాల్గొన్నారు.